# ఆరాత్రి

## ఎమ్. పార్థసారధి

నీలిమ ఫాస్ట్ గర్ల్

వేణు రాకెట్ లాంటివాడు

వాళ్ళిద్దరిదీ అరేంజ్డ్ మారేజ్ అయినప్పటికి చూసినవాళ్ళందరూ వాళ్ళిద్దరూ మేడ్ ఫర్ యీచ్ అదర్ అన్నారు

"సంబంధమైతే నిశ్చయమైందిగాని, నీలిమ బి ఎ ఫైనల్‌లో వుంది మరో ఆర్నెల్లాగాలి" అన్నారామె పేరెంట్స్

"ఓకే వియ్ విల్ హేవ్ సమ్ ప్రిమారిటల్ రొమాన్స్" అనుకున్నారు వాళ్లు

ఐడియల్ లవర్ బాయ్‌లాగా వేణు ఆమె కాలేజీ వదిలే సమయానికి గేట్ వద్ద నిలుచుంటాడు అక్కణ్ణుంచి కాఫీ ఐస్‌క్రీం పార్క్, మసక చీకటి పోష్ రెస్టారెంట్స్, వేళ్లు పెనవేసుకోవటం-అలా నెమ్మదిగా ఆమె కాలేజీ, యితడు ఆఫీసూ స్కిప్ చేసి మార్నింగ్ షోస్, మాటినీస్ కెళ్ళటం-ఆదో థ్రిల్ స్వీట్ నథింగ్స్ స్టోలెన్ కిసెస్ అదీ మొదటి నెల వుదంతం

మరునటి నెలలో వ్యవహారం కాస్త ముదిరింది ఇప్పుడు వాళ్లు ఫస్ట్‌షోస్ కూడా వెళ్తున్నారు ఆమె వచ్చి వేణు యింట్లో కూర్చుంటుంది లేదా వైస్ వెర్సా గది తలుపులు మూతబడతాయి లోపల నవ్వులు కితకితలు, అల్లరిగోల

"పెళ్ళి చేసినా పొయ్యేది" అనుకున్నారు యిరువైపుల వాళ్ళూ ఆమె కాలేజీ స్టడీస్ ఏమయ్యాయో ఎప్పుడో మరిచిపోయారు అతను పెళ్లి తర్వాత వాడుకోవల్సిన సెలవులన్నీ యిప్పుడే వాడేస్తున్నట్టుంది

చాలాసార్లు ఆమె వేణు యింట్లోనే భోంచేస్తోంది ఎవరొద్దంటారు? కాబోయే భార్యాభర్తలు ఎవరెవరికి ఏమి ట్యూషన్ చెప్పుకుంటున్నారో తెలియదు కబుర్లలో పడితే మధ్యాహ్నం కూడా యిట్టే రాత్రి ఐపోతుంది ఓనాడు రాత్రి తొమ్మిదిన్నరకు

"ఇక వస్తానండీ" అంటూ లేచింది నీలిమ వేణు తల్లి చూసి చూసి ఆడపిల్లను తన కాబోయే కోడల్ని ఒంటరిగా



ఈ చార్మినార్నుండి ఆ మారేడిపల్లిదాకా పంపించలేక పోయింది

మరో గంటకు సీలిమ అన్నయ్య వచ్చాడు గాభరాగా అత్తపక్కన పడు

తోంది

చిన్న కోడల్ని చూసి ఏమీ అనలేక వెళ్ళిపోయాడు

అది మొదటిరాత్రి పెళ్ళయిందాకా ఆ ఆర్నెల్లలో ఆమె చాలా రాత్రులు

అలా వీళ్ళింట్లో గడిపింది.

పెళ్ళి జరిగిన నాడు నీలిమ తల్లిదండ్రులకు గుండెలమీద కుంపటి దించుకున్నట్లయింది.

మొదటి దీపావళికి వేణు అత్తగారింట్లో బావమరుదులు, మరదళ్ళ మధ్యన నాలుగోనెల దాటిన నీలిమ కొత్త నిండుదనంతో పట్టుచీర తళుకులతో, తలలో మల్లెపూలతో, పారాణి కాళ్ళతో, చిలిపి కళ్ళతో ప్రొవోక్ చేయగా, జోక్స్ చెబుతూ, కబుర్లు వింటూ, జ్ఞాపకాలు నెమరేసుకుంటూ విశ్రాంతి అనబడే విలాసాన్ని అనుభవిస్తూ కూర్చున్నాడు.

"ఎలాగైనా బావగారూ, మీరు భలే వారండీ పెళ్ళి సంబంధం ఖాయమైనప్పటినుండీ అది తిరిగిన తిరుగుళ్ళకు పరీక్ష పాసౌతుందని ఎవరూ అనుకోలేదు అవునండి అక్కయ్య నాకు పుస్తకం పట్టుకుంటే ఒట్టు" అన్నాడు బావమరిది.

"పరీక్షలకు ముందు బావగారు ఎలాంటి ట్యూషన్ చెప్పారని? బావగారూ, అక్కయ్యకు గెస్ పేపర్ తెచ్చిచ్చారండీ?" అంటూ అడిగింది ఇంటర్మీడియేట్‌లో వున్న చిట్టిమరదలు.

"ఏమి చేసినా కట్టుకున్న భార్య ఎలాగోలాగ గట్టెక్కించక పోతే, నా మూలానే పరీక్ష తప్పిందని క్లాస్ చెప్తారు మరి" అన్నాడు వేణు.

"కానీ, ఆరోజు బావగారూ, అదే ఆరోజు కాలేజి నుండి త్వరగా వస్తానని చెప్పి వెళ్ళిన నీలిమ రాత్రి పదింటికి కూడా రాకపోయే సరికి నిజంగానే అమ్మకు గుండెదడ వచ్చిందనుకోండి"

"ఎప్పుడు?"

"అదేనండీ, ఏరోజు జ్ఞాపకం రావటం లేదే ఆఁ ఫ్రైడే మరుసటి రోజు ఆ శనివారం రాత్రి

ఆ రోజేనండీ, నేను చెప్పాను, నాన్నగారు చెప్పారు. అది మీ యింటి పెళ్ళి వుంటుందని మాకు తెలుసు కాని అమ్మ నమ్మదే చివరికి నెమ్మదిగా పదకొండింటికి యిది సిగ్గుపడుతూ యింటికొచ్చింది."

ఆరోజు, ఆ శనివారం

మధ్యాహ్నం రెండింటికి వస్తానంది నీలిమ తను ఆఫీసు చెక్కేసి క్వాలిటీలో కూర్చున్నాడు, ఆ నిరీక్షణ సాయంత్రం దాకా కొనసాగింది. విసుగొచ్చింది ఇంటికెళ్ళి నిద్ర పట్టని విరహంలో కోపంతో, కసితో, వుక్రోషంతో, తలనొప్పితో యింట్లో పక్కమీద పొర్లాడ నీలిమ నీలిమా

"సర్లే, అన్నీ అబద్ధాలు చెప్పి చెబుతా, నువ్వూనూ మాయింటికి వీడు కోర్ట్ జస్టర్ వీడిమాటలు పట్టించుకోకండి జ్ఞాపకాల ప్రహసనం మానేదామా యిక" అంటూ తమ్ముణ్ణి మందలించి, వేణుకు తాంబూల మందించింది నీలిమ

తాంబూలమైతే గొంతు దిగింది కాని పరమ శిష్యుడికి మళ్ళీ ఆ జోక్‌ను మాత్రం గొంతులోనే దాచేశాడు వేణు ★